మహ్మద్ ప్రవక్త జీవితం శాంతి సందేశం

- ఘనంగా మిలాన్- ఉన్- నబీ వేడుకలు

జామియా మసీదు కమిటి అధ్యక్షులు మహిబుల్లా ఖాన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మహ్మద్ ప్రవక్త జీవితం శాంతికి సందేశం అని జామియా మసీదు కమిటీ అధ్యక్షులు మహిబుల్లా ఖాన్ అన్నారు. ఘనంగా మిలాన్-ఉన్-నబీ వేడుకలు సోమవారం జామియా మసీదులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీమ్‌లు నగరంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జామియా మసీదు నుండి ఏడు రోడ్ల కూడలి మీదుగా డే అండ్ నైట్ నుంచి రైతుబజార్ మీదుగా తిరిగి జామియా మసీదుకు చేరుకుంది. విలేకరుల సమావేశంలో మహిబుల్లా ఖాన్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త శాంతి, ఐక్యతను నెలకొల్పిన చూపిన మార్గం అనుసరణీయమన్నారు. ఈ ప్రార్థనలు జామియా మసీదు కమిటి అధ్యక్షులు మహిబుల్లా ఖాన్, ఉపాధ్యక్షులు హాజీ భయ్యా, సెక్రటరీ అక్బర్ బాషా, జాయింట్ సెక్రటరీ షుకూర్ ఖాన్, ట్రెజరర్ ఉస్మాన్, సభ్యులు సయ్యద్ షఫీ, కార్యక్రమం లో అన్ని మసీదుల ఇమామ్‌లు కమిటీ వారు పాల్గొన్నారు.

బొడ్డపాడు విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-పలాస: మండలం బొడ్డపాడు గ్రామానికి చెందిన మద్దిల ప్రియాంక(మీను) ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించి తన ప్రతిభను చాటారు. ప్రియాంక ఇంటర్ లో 730 మార్కులు గాను 630 మార్కులు సాధించారు. నీట్ 2024 లో జాతీయస్థాయిలో 40000 వేల ర్యాంక్ రాష్ట్రస్థాయిలో 1200 ర్యాంకును సాధించారు. తండ్రి మద్దిల లక్ష్మణరావు, తల్లి జానకమ్మ మధ్యతరగతి కుటుంబానికి చెందినవారు. ప్రియాంకను గ్రామస్తులు అభినందించారు.

పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డిశాంతి

విశాలాంధ్ర-కొత్తూరు: సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ అంపిలి బుచ్చిబాబు భార్య అనారోగ్యంతో ఇంటివద్దనే చికిత్స పొందుతున్నందున మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి. స్థానిక నాయకులతో కలసి పరామర్శించారు తొందరగా కోలుకోవాలని ఎంఎల్‌ఏ రెడ్డి శాంతి. కోరారు.కాగా అంతక ముందు గులిందల పేట వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న. మాజీ ఎంపీటీసీ నారాయణరావు ను ఎంఎల్‌ఏ శాంతి పరామర్శించారు ఆమె వెంట వైసిపి నేతలు చింతాడ సూర్యనారాయణ ఆనందరావు, వి.లక్ష్మి నారాయణ, వైకుంటరావు తదితరులున్నారు.

అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన

విశాలాంధ్ర -కవిటి: అవగాహన తోనే ఎయిడ్స్‌ను పూర్తిగా నిర్మూలించ గలమని లింక్ వర్కర్ గున్న రవి అన్నారు. ఈ మేరకు సోమవారం ఆర్.బెలగాం పంచాయతీ బసవ కొత్తూరు గ్రామంలో చైల్డ్ వండ్ ఇండియా లింకు వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ సంబంధించి జాతీయ హెల్ప్ లైన్ 1097, ఎయిడ్స్ హెల్ప్ సెంటర్లపై అవగాహన కల్పించారు. అలాగే ఎయిడ్స్ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వాసుదేవు రెడ్డి, బసవ రాముడు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ల నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ నూతన కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అసోసియేషన్ ఆకగ్రీవంగా ఇప్పిలి వెంకట రమణ కి అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు పి. కొండలరావు, కార్యదర్శి ఉప్పాడ దుర్గ బాబు, సహ కార్యదర్శి పైడి బాలరాజు, కోశాధికారి చిరంజీవి, సహ కోశాధికారి గురుపాక కుమార్‌లను ఎన్నుకున్నారు. మెంబర్లుగా చెన్న శ్రీనివాసరావు, పి. వెంకటరమణ. ఎం. శంకర్. బి. లక్ష్మణ్, పి. సూరిబాబు, డి.రమణ లను కార్యవర్గ సభ్యులుగా నియమించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వెంకటరమణ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు ఎటువంటి సమస్య వచ్చిన ఆదుకుంటామంటూ ఫోటోగ్రాఫర్లకు భరోసా కల్పించారు.

స్కూల్ శానిటరీ వర్కర్లకు బకాయిలు చెల్లించండి

- ఏఐటీయూసీ జిల్లా సంయుక్త కార్యదర్శి

- పట్టా ప్రభావతి డిమాండ్

విశాలాంధ్ర -పొందూరు: జిల్లాలో పాఠశాలలో పనిచేస్తున్న శానిటరీ వర్కర్స్‌కు ఐదు నెలలు దాటిన జీతాలు కల్పించడంలో సర్కారు నిర్లక్ష్యంపై జిల్లా ఏఐటియుసి సంయుక్త కార్యదర్శి పట్టా ప్రభావతి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మండల కేంద్రం ఎంఈఓ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి విస్తృత సమావేశంలో పాల్గొని పై విధంగా అన్నారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత చేయించుకునే సర్కారుకు సకాలంలో జీతాలు ఇవ్వక ఆకలికేకలతో అలమటిస్తున్న వర్కర్ల బాధలను పట్టించుకోరా అంటూ మండిపడ్డారు. నేతలందరూ మారినా కింద స్థాయి శానిటరీ వర్కర్లు అంటే అంత అలుసా అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కార్మికుల బాధలు నేతలు పట్టించు కోవడంలో విఫలమయ్యారని విమర్శల వర్షం కురిపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనాడి తక్షణమే శానిటరీ వర్కర్స్ కు జీతాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం చేస్తే జిల్లాస్థాయిలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. పాఠశాలలో పనిచేసే శానిటరీ వర్కర్లకు పనిభద్రత కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయుసి ఉపాధ్యక్షులు రాంబిల్లి సత్యనారాయణ, శానిటరీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు ఎల్.పద్మ, పి.పార్వతి, హెచ్.ఆదిలక్ష్మి, రాజేశ్వరి, రామలక్ష్మి, సూర్యుడు, తవిటమ్మ అనకాపల్లి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేత అక్కులపేట

విశాలాంధ్ర -సోంపేట/కంచిలి: కంచిలి మండలం బూరగాం గ్రామంలో శ్రీకృష్ణ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో అక్కులపేట జట్టు ప్రథమస్థానాన్ని కైవసం చేసుకుంది. 28 జట్లు పాల్గొనగా లోహరిబంద కొత్తూరు ద్వితీయ స్థానాన్ని, చిన్నలింబుగాం జట్టు తృతీయ స్థానాన్ని సాధించింది. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి కింద 10వేల నగదు, షీల్డ్ అందజేశారు. ద్వితీయ బహుమతి కింద 7వేల నగదు, షీల్డ్, తృతీయ బహుమతి కింద 5వేల రూపాయల నగదు, షీల్డ్‌ను అందజేశారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, కొత్తకోట శేఖర్ బతకల ధర్మారావు, కొనపల సురేష్, డొక్కరి బలరాం తదితరులు పాల్గొన్నారు. కమిటీ ప్రతినిధులు మద్దు రాజారావు, బొడ్డ చిన్నారావు, మద్దు అభి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం మంత్రి అచ్చెన్నకు రూ.50వేలు అందజేత



విశాలాంధ్ర -నరసన్నపేట: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కింజరాపు అచ్చెన్నాయుడుకు సోమవారం విశాఖపట్నంలో నరసన్నపేట మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్, వూణ్ణ, రాజశ్రీ వేంకటేశ్వరరావు దంపతులు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50వేలు అందచేశారు. ఇటీవల విజయవాడ పరిసర ప్రాంతాలు వరద నష్టానికి గురయిన కారణంగా ఈ సహాయమందించామని వారన్నారు. ఈ కార్యక్రమంలో వూణ్ణ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

16వ కొన్న చిన్నారావు మెమోరియల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: స్వర్గీయ కొన్న చిన్నారావు కుటుంబం.. ప్రస్తుత సమాజానికి ఎంతో ఆదర్శవంతమైనదని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ (ఆర్ట్స్) కళాశాల మైదానంలో 16వ కొన్న చిన్నారావు మెమోరియల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ - 2024 పోటీలు ఎంతో ప్రతిష్టాత్మకంగా, కన్నుల పండువగా జరిగాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీకాకుళం, రాజాం నియోజకవర్గాల ఎమ్మెల్యేలు గొండు శంకర్, కోండ్రు మురళీమోహన్ ముఖ్య, విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. తొలుత స్వర్గీయ కొన్న చిన్నారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యేలు గొండు, కోండ్రు మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యపడుతుందన్నారు. 16 ఏళ్లు నుంచి తమ తండ్రి జ్ఞాపకార్థం ప్రతి ఏటా లక్షలాది రూపాయలు వెచ్చించి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న కొన్న చిన్నారావు కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మా తండ్రి మాకు ఆదర్శం... కొన్న వాసు... మా నాన్న స్వర్గీయ కొన్న చిన్నారావు తమ కుటుంబానికి ఎంతో గౌరవం, ఆదర్శమని కొన్న చిన్నారావు కుమారుడు, విశాఖపట్నం వీఎంఆర్‌ఏ ప్లానింగ్ ఆఫీసర్ కొన్న వెంకటేశ్వరరావు (వాసు) పేర్కొన్నారు. తమ తండ్రి కొన్న చిన్నారావు మెమోరియల్ పేరిట కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆప్తుల సహకారంతో గత 16ఏళ్లగా క్రీడాపోటీలను నిర్వహిస్తుండటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం 600 మీటర్ల పరుగుపందెంను ఎమ్మెల్యేలు గొండు శంకర్, కోండ్రు మురళీమోహన్ జెండా ఊపి ప్రారంభించారు. అటుపిమ్మట మొదటి మూడు స్థానాల్లో నిలిచినవారికి పతకాలు, ప్రసంశా పత్రాలను అందజేశారు. జిల్లా నలుమూలల నుంచి రికార్డు స్థాయిలో క్రీడాకారులు హాజరు... జిల్లా కేంద్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన స్వర్గీయ కొన్న చిన్నారావు మెమోరియల్ అథ్లెటిక్స్ మీట్ కు జిల్లా నలుమూలల నుంచి రికార్డు స్థాయిలో క్రీడాకారులు తరలివచ్చారు. 700 మందికి పైగా క్రీడాకారులు, బాలబాలికలు హాజరై అద్భుతమైన ప్రతిభా నైపుణ్యాన్ని కనబర్చారు. అండర్-14, 16, 18, 20 వయో విభాగాల్లో రన్స్, త్రోస్, జంప్స్ ఈవెంట్స్ ను బాలబాలికలకు వేరువేరుగా నిర్వహించారు. అత్యుత్తమ ఆటతీరు తో ఆకట్టుకున్నారు. క్రీడాకారులు రెట్టించిన ఉత్సాహంతో పోటీల్లో పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి కూన, దాసన్న హాజరు... బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, శ్రీకాకుళం మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ ఎంవీ పద్మావతి తదితరులు హాజరై విజేతలకు పతకాలు, ప్రసంశా పత్రాలు అందజేశారు. ప్రభుత్వం చేయాల్సిన పనిని ఒక కుటుంబం చేస్తుండటం చాలా గొప్ప విషయమని ఎమ్మెల్యే కూన పేర్కొన్నారు.

రెడ్‌క్రాస్ లో ముగిసిన ప్రపంచ ప్రదమ చికిత్స దినోత్సవాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ప్రతీ ఒక్కరికీ ప్రథమ చికిత్సపై అవగాహన ఉండాలని ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర వైస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు సోమవారం అన్నారు. ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం సందర్భంగా స్థానిక రెడ్ క్రాస్ స్కిల్ డెవలప్మెంట్ ప్రాంగణంలో జరిగిన ప్రథమ చికిత్సపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలమేరకు నగరంలో సుమారు ఏడు కళాశాలల యూత్ రెడ్ క్రాస్ విద్యార్థులు పాల్గొని, విపత్తుల నివారణా చర్యలు, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించుకొని, డిజాస్టర్ మేనేజిమెంట్ రెస్పాండ్ టీం సభ్యులుగా ఉన్నారని, ఎటువంటి విపత్తులు గాని, అత్య వసర చికిత్సలను అంధించటానికి వీరు అర్హులని తెలిపారు. ప్రాజెక్ట్ మేనేజర్ జి.రమణ మాట్లాడుతూ ప్రథమ చికిత్స గురించి, అవసరమైన పరిస్థితిలో ప్రథమ చికిత్స ఎలా చేయా లనే దాని గురించి అవగాహన పెంచడమే లక్ష్యంగా ప్రాథమిక చికిత్స దినోత్సవం జరు పుకుంటామని, వరల్డ్ ఫస్ట్ ఎయిడ్‌డే ప్రతి ఏడాది సెప్టెంబరులో రెండో శనివారం జరుపు కుంటారని, శనివారం మొదలైన అవగాహన కార్యక్రమాలు నేటితో ముగిసాయని, లీడింగ్ ఫైర్ ఆఫీసర్, పి.షణ్ముఖరావ్ పాల్గొని, అగ్నిప్రమాధాలపై అవగాహన కల్పించటం మంచివిషయ మన్నారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పురుషులు, మహిళా విద్యార్థినిలు, కాకినాడ ఆదిత్య డిగ్రీ పురుషులు, మహిళా విద్యార్థినిలు, సివానీ ఇంజనీరింగ్ కళాశాల, గాయత్రి డిగ్రీ కళాశాల, శ్రీ వేంకటేశ్వర ఇంజ నీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రెటరీ బి. మల్లేశ్వర రావు, ఎం.కళ్యాణ్ చక్రవర్తి, ప్రోగ్రాం మేనేజర్ జి. రమణ, బి చిన్మయ్ రావు, కే.కళ్యాణ్, పి.శ్రీకాంత్, హరి సత్యనారాయణ, జాతీయ అవార్డు గ్రహీత పెంకి చైతన్య, ఏ నర్సింగ్ రావు, గుణాకరన్, బి.సతీష్, రెడ్ క్రాస్ వాలంటీర్స్, పలు స్వచ్ఛంద సంస్థ సభ్యులు, విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

తిలారు అండర్ ప్రాసెస్ వంతెన వద్ద లీకేజీల కారణంగా ప్రయాణికుల అవస్థలు

వంతెన వద్ద నీరు ఉధృతి

విశాలాంధ్ర-జలుమూరు: మండలం తిలారు రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే గేట్ వద్ద ఏర్పాటుచేసిన అండర్ ప్రాసెస్ వంతెన ఒకవక్క గోడ నుండి నీరు ఉధృతంగా లీక్ అవుతున్నందున వంతెన వద్ద నీరు నిలవ ఉండిపోతుంది. దీనితో ఒడిస్సా ఆంధ్ర ప్రధాన రహదారి అయిన ఈ రహదారి అనేక వాహనాలు నిరంతరం ప్రయాణం సాగిస్తున్నాయి. ఈ ప్రాంతంలో చిన్నపాటి వర్షం పడిన ఆ వంతెన లీక్ అవ్వడం పలు విమర్శలు వినిపిస్తున్నాయి. రైల్వే ఇంజనీరింగ్ అధికారులు కనీస పరిశీలన లేకపోవడమే ఇటువంటి దారుణం జరిగిందని విమర్శిస్తున్నారు. కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిన ఇటువంటి వంతెన లీక్ అవ్వడం అనేక విమర్శ వినిపిస్తున్నాయి. కేంద్రంలో గుర్తింపు పొందిన కేంద్రమంత్రి శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు రైల్వే అధికారులు తక్షణమే పరిశీలించి చిన్న లీకేజ్ భారీ స్థాయికి పెరగకుండా ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పలువురు ప్రయాణికులు కోరారు. ఆ వంతెన దిగుభాగంలో చిన్న వాగులా కనిపించడం మరిన్ని విమర్శలు వినిపిస్తున్నాయి.

మాజీ సైనికుల సేవలు స్ఫూర్తి దాయకం

- వరద బాధితులకు మాజీ సైనిక ఉద్యోగులు రూ.5 లక్షల సాయం

- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అభినందన

విశాలాంధ్ర-శ్రీకాకుళం: సైనిక ఉద్యోగంలో భాగంగా దేశ సేవలో ఉన్నా.. విరమణ అనంతరం సామాజిక సేవలో ఉన్నా.. మాజీ సైనిక ఉద్యోగుల సేవలు స్ఫూర్తి దాయకమని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కొనియాడారు. సామాజిక బాధ్యతగా వారు చేస్తున్న సేవలను అభినందించారు. జిల్లాకు చెందిన 16 మాజీ సైనిక ఉద్యోగ సంఘాల సభ్యులంతా కలిసి విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.5 లక్షల 116 రూపాయల విరాళాలను సేకరించారు. దీనికి సంబంధించిన చెక్కు శ్రీకాకుళం లోని కేంద్ర మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... కష్ట సమయాల్లో ఇలా తమ వంతు సాయం చేయడం ఎంతో ఆదర్శవంతమని తెలిపారు. ఎన్నికల ముందు తనను ఓ కుటుంబ సభ్యుడిగా భావించి, ఎంతో ఆదరించారని.. కేంద్ర మంత్రిగా నియామకమైనా, ఎప్పుడూ ఫోన్ కాల్ దూరంలోనే అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కేంద్రీయ విద్యాలయం నా బాధ్యత... జిల్లాలోని సైనికులు, వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకే ఎర్రన్న జవాన్ మిత్ర, జవాన్ డిక్లరేషన్ కార్యక్రమాలను చేపట్టినట్లు గుర్తు చేశారు. తన అనుభవం, చొరవతో రాష్ట్రంలో ఒక్కో సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చక్కదిద్దుకుంటూ వస్తున్నారని పేర్కొన్నారు. మాజీ సైనిక ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా సీఎంతో మాట్లాడుతానని తెలిపారు. అలాగే పలాసలో కేంద్రీయ విద్యాలయం తీసుకొచ్చే పూర్తి బాధ్యత తనదేనని పునరుద్ఘాటించారు. ఉద్యోగ నియామకాల్లో ప్రత్యేక కోటా సాధనతో పాటు శ్రీకాకుళం జిల్లాలో సైనిక అమరవీరుల స్మారక స్థూపం ఏర్పాటు చేసే విధంగా కలెక్టర్ తో చర్చిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ గ్రూప్ చైర్మన్ వి.ఈశ్వర్రావు, అధ్యక్షుడు కటకం పూర్ణచంద్రరావు, సభ్యులు పాల్గొన్నారు.

పలాస శివాజీ నగర్ లో చోరీ

ఐదు తులాలు బంగారం అపహరణ

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ తిలక్ నగర్ రెండవ వీధిలో నివాసం ఉంటున్న పెంట విష్ణుమూర్తి ఇంటిలో సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో పట్టపగలు ఇంటిలోకి ఒక అగంతకుడు చొరబడి చోరీకి పాల్పడ్డాడు.విష్ణుమూర్తి భార్య కృష్ణవేణి మెడలో ఉన్న ఐదు తులాల బంగారంను అపహరించుకుపోయాడు. బంగారం విలువ సుమారు నాలుగు లక్షల రూపాయలు ఉంటుందని తెలుస్తుంది. బాధితురాలు కృష్ణవేణి కథనం మేరకు పెంట కృష్ణవేణి భర్త విష్ణుమూర్తికి టీ అందించి తను నిర్వహిస్తున్న కిరాణా షాపుకు పంపించింది. అనంతరం ఆమె తన బయట మెట్ల మీద కూర్చొని టీ తాగుతుండగా ముఖానికి రుమాలు కొట్టుకొని వచ్చిన అగంతకుడు మంచినీరు కావాలని కోరడంతో ఆమె ఇంటిలోనికి మంచినీరు తేవడానికి వెళ్ళింది. ఆమె వెనుక ఆగంతుడు ఇంటిలోకి చొరబడి చంపుతానని బెదిరించి ఆమె మెడలో ఉన్న పుస్తెలతాడు, మరో చైన్ ను దోచుకున్నాడు. గాజులు కూడా తీసి ఇవ్వాలని డిమాండ్ చేసినప్పటికీ గాజులు టైట్ గా ఉన్నాయని చెప్పడంతో ఆమెను వెనక్కి నెట్టేసి పక్కన ఉన్న ముళ్లపొదలు నుంచి మరొక వీధికి పరుగులెత్తాడు. అనంతరం ఆమె వీధిలోకి వచ్చి మహిళలకు చెప్పడంతో వీధిలోని పెద్దలు కృష్ణవేణి భర్తకు సమాచారం ఇవ్వడంతో ఆయన ఇంటికి చేరుకొని పోలీసులు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించారు. దీనిపై కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడలు ఆరోగ్యానికి సోపానాలు

ఎమ్మెల్యే కూన రవికుమార్

విశాలాంధ్ర-పొందూరు: క్రీడలు ఆరోగ్యమైన శారీరిక ఉల్లాసాన్ని కల్పించి యువతని ఆనంద పరచడానికి సోపానాలవుతాయని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. స్థానిక నెహ్రూ పార్కు ఆవరణలో కబాడీ యూత్ సౌజన్యంతో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ పై విధంగా అన్నారు. క్రీడలు ఆనందదాయకమైన వ్యాయాయంగా శక్తిని ఉల్లాసాన్ని కల్పించిన రోగనిరోధక శక్తిగా ఆరోగ్యాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. నేటి పొందూరు కబాడీ యూత్ జిల్లాస్థాయిలో మంచి పేరు సంపాదించి నందుకు ఆయన యువతరానికి అభినందించారు. క్రీడారంగంలో పొందూరు అభివృద్ధి పదంలో అడుగులు వేస్తుందన్నారు. ముందుగా మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేయగా, జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను కూన రవికుమార్ మొదటి కూతతో ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహనరావు, పట్టణ దేశంపార్టీ అధ్యక్షులు అనకాపల్లి శ్రీ రంగనాయకులు (చిన్న రంగ), మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎంపీటీసీ ప్రతినిధి బాడాన శేషగిరి నాయుడు, జిల్లా తెలుగు యువత జనరల్ సెక్రటరీ బలగ శంకర భాస్కర్, ఏఎంసీ మాజీ చైర్మన్ అన్నెపు రాము, పొందూరు మేజర్ పంచా యతీ సర్పంచ్ రేగిడి లక్ష్మి, ఎంపీటీసీలు అనకాపల్లి వాణి, బాదన హారిక, టి ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మొకర సత్యనారాయణ, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులుమద్దిల శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీలు పుంద్రు లక్ష్మి, దండా రవికుమార్, కాలేపు శ్రీనివాసరావు, అనకాపల్లి అప్పలస్వామి, తెలుగు యువత నేతలు అనకాపల్లి శివకుమార్, పోలాకి బాలకృష్ణ,యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ అధ్యక్షులు కాళ్ళ కూరి శాంతరాం, సాయిబాబా ఫీవర్ సొసైటీ మాజీ అధ్యక్షులు కాలేపు శ్రీనివాసరావు, ఆనెం పాపారావు, దండా మురళి, తెలుగు రైతు ప్రతినిధులు లచ్చుబోతు శ్రీనివాసరావు, కొండల రాజారావు, అనకాపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

సర్క్యులేషన్ ప్యాట్రన్ సమస్య పరిష్కరించాలి

కమిషనర్‌ను కోరిన శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ లైసెన్స్ డ్ టెక్నికల్ పర్సన్స్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: నగర పరిధిలో సర్క్యులేషన్ ప్యాట్రన్ సమస్య ఎక్కువగా ఉందని, సమస్యను పరిష్కరించాలని కోరుతూ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ లైసెన్స్ డ్ టెక్నికల్ పర్సన్స్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు దృష్టికి తీసుకెళ్లారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో ఆయనను శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ లైసెన్స్ డ్ టెక్నికల్ పర్సన్స్ ఆఫ్ ఏపీ అధ్యక్షులు కె ఎస్ ఎస్ వి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సర్క్యులేషన్ ప్యాట్రన్ సమస్యను కలెక్టర్ కు వివరించడం ద్వారా వాటికి పరిష్కారం చూపేందుకు ఆయన కూడా సిద్ధంగా ఉన్నారని త్వరలో పరిష్కారం చూపేలా కృషి చేస్తానని ఇంజినీర్లకు కమిషనర్ హామీనిచ్చారని తెలిపారు. శ్రీకాకుళం నగరంలో సుడా కార్యాలయంలో అనుమతులు కోసం పెట్టిన ప్లాన్లకు టీ ఎస్ (టౌన్ సర్వే) రిపోర్టులు కోరుతున్నారని వీటితో పాటు కౌంటర్ సైన్లు కూడా తప్పనిసరి అని చెబుతుండడంతో ఇబ్బందులు పడుతున్నామని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టౌన్ సర్వేరర్ టీఎస్ రిపోర్టుపై కౌంటర్ సైన్ తప్పనిసరి చేయడంతో ప్లాన్లు ఆలస్యం అవుతున్నాయని కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఆయన పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని హామీనిచ్చినట్టు ఇంజినీర్లు తెలిపారు. కమిషనర్‌ను కలసిన వారిలో ఇంజినీర్లు వాండ్రంకి శ్రీనివాసరావు, బాకి సురేష్, వెంకటేష్, సీహెచ్ భద్రం, బి సత్యన్నారాయణ, బి. రమేష్, జి శ్రీనివాసరావు, కిరణ్, రవికుమార్, సందీప్, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర -నరసన్నపేట: పట్టణంలోని కలివరపుపేట వీధికి చెందిన ఒక యువకుడు సోమవారం మధ్యాహ్నం తన స్వగృహంలో ఉరివేసుకొని మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం కలివరపుపేటలో నివాసం వుంటున్న మృతుడు, వైశ్యరాజు నాగరాజు(32) పట్టణంలో ఫైనాన్షియల్ కలెక్షన్ ఏజెంట్ గా పనిచేస్తుయున్నాడు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమానికి మృతుడు తల్లి, లక్ష్మీ, తమ్ముడు గురునాధరాజు వెళ్ళిన తర్వాత ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందాడన్నారు. తన తండ్రి వైశ్యరాజు లక్ష్మణరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతుడు, నాగరాజుకు అప్పులు వున్నాయని, ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక, మనస్థాపంతో ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడని తెలిపారు. లక్ష్మణరాజు సంతలో కిరాణా వ్యాపారం చేస్తాడని పోలీసులు అన్నారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎస్.ఐ, సిహెచ్.దుర్గాప్రసాద్, సి.ఐ, జె.శ్రీనివాసరావు హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్ళి, వివరాలు సేకరించారు. మృతుడు, తండ్రి, లక్ష్మణరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును ఎస్.ఐ, దుర్గాప్రసాద్ నమోదు చేశారు.

అక్రమ ఇసుక రవాణాపై కేసు నమోదు

విశాలాంధ్ర -ఇచ్ఛాపురం: బాహుదా నది నుండి అక్రమంగా ఇసుకను అర్ధ రాత్రి రవాణా చేస్తుండగా గుర్తించి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసారు. లొద్దపుట్టి సమీపంలో నది నుండి ఇసుక తరలింపును పసిగట్టిన రూరల్ ఎస్సై శ్రీనివాస్ ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని, నాగం క్రిష్ణబాబు, ఆశి శ్రీనివాసరెడ్డిలపై కేసు నమోదు చేసారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సబ్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

రికార్డుల నిర్వహణ ఏది...?

- ఉపాధి సిబ్బందిని నిలదీసిన ఆడిట్ బృందం

- వెలుగు చూస్తున్న ఉపాధి అక్రమాలు

గాజుల కొల్లివలసలో బయట నిలుచున్న వేతనదారులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఉపాధి పనులు నీధుల ఖర్చుల సమగ్ర నిర్వాహన నిర్వహణ రికార్డులు, ఉపాధి పత్రాలు నిబంధనలను అనుసరించి ఏ ఒక్కటి నిర్వహించటం లేదని ఆడిట్ బృందం గుర్తించి ఉపాధి అధికారులను నిలదీశారు. సామాజిక తనిఖీల్లో గ్రామ స్థాయిలో జరిగిన పనుల్లో పలు అక్ర మాలు బయటపడ్డాయి.ఉపాధి పనుల కు సంబంధించి ఏడు రకాల రిజిస్టర్లను నిర్వాహణ చేయాలి కానీ ఎక్కడ కూడా అలా జరగలేదని సోషల్ ఆడిట్ బృందం గుర్తించింది. రిజిస్టర్స్ నమోదు లేదు. రోజ్ గార్ దివాస్ సమావేశాలు ప్రతి శుక్రవారం నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఎక్కడ అటువంటి దాఖలాలు కనిపిం చలేదు అనే సమాచారాన్ని గుర్తించారు. ఉపాధి పనులకు సంబంధించి 14 రకాల పత్రాలు ఉండాల్సి ఉన్నప్పటికీ వాటి ఆచూకీ లేదు.పనులకు సంబంధించి బోర్డు నిర్మాణం జరిగినప్పటికీ నిధులు మంజూరైతే బిల్లు చెల్లించిన అప్పటికి రంగులు, పనుల వివరాలు వేయలేదు. తనిఖీ జరిగిన అనంతరం బొబ్బిలి పేట లో సోమవారం రంగులు వేస్తున్నారు. జాబు కార్డు కోసం ఫీల్డ్ అసిస్టెంట్ డబ్బు లు తీసుకున్నారని కొత్తవలసలో ఫిర్యా దు చేశారు.కొన్ని జాబ్ కార్డులో మస్టర్లు నమోదు అయినప్పటికీ సంతకాలు లేనట్టు అన్ని గ్రామాల్లో ఆడిట్ బృందాలు గుర్తించారు. మరికొందరికి పనికి రాకపో యినా మస్టర్లో పేరు నమోదు చేసి డబ్బులు చెల్లించినట్టు సోషల్ ఆడిట్ బృందం గుర్తించింది. డిజిటల్ మాస్టర్స్ వేసి అ టెండెన్స్ పేపర్లపై దిద్దుబాట్లు చేయటం తో బినామీ మాస్టర్లు బయటపడ్డాయి. 2021 లో కొత్తవలస లో పారయ్య అనే వ్యక్తి, కొరపాము లో నలుగురు మృతి చెందినప్పటికీ వారి పేరు మీద డిమాండ్ ఇచ్చి మాస్టర్ వేసినట్లు ఎస్ఆర్పి డిఆర్పి లు గుర్తించారు. బూర్జ మండలంలో ఔట్సోర్సింగ్ చేస్తున్న కొత్తవలస వ్యక్తి, స్థానిక ఆసుపత్రిలో సెక్యూరిటీ పనిచే స్తున్న గాజుల కొల్లివలస వ్యక్తి మస్టర్లు వేసినట్లు అధికారులు గుర్తించి గ్రామ సభలో వాటిపై నిర్ధారణ చేశారు. ఈ సందర్భంలో గ్రామస్తుల మధ్య వాదనలు చోటుచేసుకున్నాయి. ఎవరి వర్గాన్ని వారు కాపాడుకునే పరిస్థితిలో పడ్డారు. అన్ని గ్రామాల్లోనూ ఎంపీడీవో అనుమ తులు లేకుండానే వేతనాలు అందించ దం వంటి సమస్యలు వెలుగు చూశాయి. అలాగే వంజంగిపేట, చిట్టివలస, గాజుల కొల్లివలస, వెదుళ్ళ వలస, కొత్తవలస గ్రామాల్లో ఆడిట్ బృందాలు సేకరించిన సమాచారాన్ని సోమవారం గ్రామసభల్లో చదివి వినిపించారు. ఈ గ్రామ సభలో సర్పంచ్ల అధ్యక్షతన జరిగాయి. ప్రతి గ్రామంలోనూ పనికిరాని వారికి మస్టర్ వేశారని, జాబు కార్డు లకి ఇబ్బందికి గురి చేస్తున్నారని, ఒకే ఇంటిలో రెండు జాబ్ కార్డులు, ఇతర జిల్లాల్లో ఉన్నవారికి ఇక్కడ మస్టర్లు వేసి ఉపాధి అధికారులు ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వే తన దారులు అన్ని గ్రామాల్లో నిలదీశా రు. ముఖ్యంగా కలివరం, గాజుల కొలి వలస, కొరపాం, కొత్తవలస, వంజంగి, చిట్టివలస, కే మునగవలస క్షేత్రస్థాయి అధికారులు పనితీరుపై ఆరోపణలు వెల్లువెత్తాయి. వీరికి సహకరించిన టి ఏ లు ఉపాధి అధికారులు వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ప్రశ్నించారు. చిట్టివలసలో 25 పనులకు గాను 32 లక్షల 83,348 రూపాయలు ఖర్చు చేశారు. గాజుకొల్లి వలసలో 18 పనులకు గాను 52 లక్షల 78000 రూపా యలు, విధులవలసలో 22 పనులకు గాను 23 లక్షల 81 880 రూపాయలు, వంజంగి పేటలో 18 పనులకు గాను 45 లక్షల 16,469 రూపాయలు పంపిణీ చేసినట్లు అధికారులు గుర్తించారు. ఎస్ ఆర్ పి లు, డిఆర్పీలు, ఉపాధి సిబ్బంది ఈ సామాజిక తనిఖీ గ్రామసభల్లో పాల్గొన్నారు.

ఊపిరినిచ్చే ప్రకృతిని... ప్రేమిద్దాం... గ్రీన్ ఆర్మీ

విశాలాంధ్ర-మందస : ఊపిరినిచ్చే ప్రకృతిని ప్రతి ఒక్కరూ ప్రేమించి కాపాడాలని గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనాల గోపాల్ అన్నారు. సోమవారం మండలం రట్టి యువజన సంఘం అభ్యర్థన మేరకు వేప,కదంబ, బాదం, చెర్రీ, తురాయి మరియు ఇతర నీడనిచ్చే మొక్కలను గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో వల్లభ నారాయణ దేవాలయం మరియు సముద్ర తీర ప్రాంతంలో నాటారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ తిత్లి తుఫాన్ దాటికి పూర్తిగా ధ్వంసమైన తోటలు, పర్యావరణం పచ్చదనం పునరుద్దించడానికి భారీగా మొక్కలు నాటాలని యువతను కోరారు. సముద్ర తీరం వెంబడి గాలి వేగాన్ని తగ్గించడానికి సరుగుడు మొక్కలు మరియు ఇతర మొక్కలు నాటాలని కోరారు. పర్యావరణం సమతుల్యంకు మొక్కలు చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి సింహాద్రి, రట్టి వైకుంఠ రావు, ఈశ్వరరావు, రమేష్ గ్రీన్ ఆర్మీ సభ్యులు నూకల శ్యాంసుందర్, దిలీప్ గ్రామ యువత పాల్గొన్నారు.

అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం, ఎఐకేఎం అధ్వర్యంలో నిరసనలు జయప్రదం చేయండి

కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయండి..
గ్రామీణ సమస్యల పరిష్కారానికి ఉద్యమించండి
అయార్లా, ఎఐకేయమ్, ఎఐసిసిటియు, ఐప్వా పిలుపు..

విశాలాంధ్ర-పలాస: కేంద్రములో బిజెపి కూటమి ప్రభుత్వం మూడోసారి అధికారాన్ని, రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారాన్ని చేపట్టాయని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం, ఏఐకెఏఎం నాయకులు అన్నారు. సోమవారం కాశీబుగ్గలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అయ్యర్ల రాష్ట్ర నాయకులు తామాడ సన్యాసిరావు, ఏఐకెఏఎం జిల్లా నాయకులు మధ్యలో రామారావులు మాట్లాడుతూ అధికారాన్ని చేపట్టిన ఈ పార్టీలు కేంద్రంలో వార్షికంగా రెండు కోట్లు ఉద్యోగాలు కల్పిస్తానని, అందరి కి పక్కా ఇల్లు ఇస్తానని వాగ్దానాలు చేసిందని, రైతుకు మద్దతు ధరను చట్టబద్దం చేస్తానని, మహిళా రిజర్వేషన్లు పార్లమెంట్లో ఆమోదం చేసి ఆచరణలో అమలుచేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ కార్మి కులకు గొప్ప ఆసరాగా నిలిచిన మహాత్మాగాంధీ ఉపాధి పథకాన్ని గొంతు నులిమి వేయడానికి బిజెపి ప్రభుత్వం చేయని ప్రయత్నం అంటూ లేదని, గత ఏడాది ఉపాధి పథకంలో దేశ వ్యాప్తంగా 1,05,000 వేల కోట్లు ఖర్చు కాగా ఈ బడ్జెట్లో (124-25) 86 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. వ్యవసాయం నేడు దళిత బహుజన ఆదివాసీలు మాత్రమే భూమిని సాగు చేస్తున్నారని,సుమారు 60 నుండి 70 శాతం భూమిని కౌలు రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వమంటే భూ యజమాని అనుమతులతో ముడిపెట్టి వారికి రక్షణ లేకుండా చేసారని, రోజు రోజుకు వ్యవసాయరంగంను కార్పోరేట్లకు ధారదత్తం చేసి సంక్షోభం సృష్టించి ధరలు పెంచుతున్నారని విమర్శించారు. గ్రామీణ కార్మికుల హక్కుల కోసం తాము చేపట్టే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాల ని కోరారు. అలాగే ఉపాధి పథకంలో పని కోరిన వారందరికి పని కల్పించి జాబుకార్డులు ఇవ్వాలని మరియు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలన్నారు. భూ యజమాని అనుమతితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,100 రోజులు పూర్తయ్యే వరకు ఉపాధి పని కల్పిస్తు రోజుకు రూ. 600 వేతనంతో 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనులను వ్యవసాయ పనులతో అనుసంధానం చేయాలని, ఉపాధి పథకంలో బిజెపి ప్రభుత్వం చేసిన మార్పులను రద్దు చేసి పాత విధానం అమలు చేయాలన్నారు. గిరిజన గ్రామాలన్ని 5వ షెడ్యూల్లో చేర్చాలని సాగు భూములకు పట్టాలు ఇవ్వాల న్నారు. ఇళ్ల స్థలాలకు గత ప్రభుత్వం సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లించి, టిడ్కో ఇళ్లను పంపిణీ చేయాలని కోరారు. ఉచిత గ్యాస్ పథకాలను అమలు చేసి పెట్రోల్, డిజిల్, నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని, జిల్లాలో సాగు, త్రాగునీరు ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జీడి-కొబ్బరి పంటలకు గిట్టుబాటు ధర కల్పించి బోర్డులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలన్నారు. జిల్లాలో

సోంపేట, ఇచ్ఛాపురం, మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని, వంశధార ఎడమ కాలువ ఇచ్ఛాపురం వరకు పొడిగించి సాగు, త్రాగునీరు ఇవ్వాలని,రేగులపాడు అఫ్ షోర్ పనులకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్దానంలో జల్-జీవన్-మిషన్ ద్వారా త్రాగునీరు పనులు వేగవంతం చేయాలని, కిడ్నీ రిసెర్చ్ సెంటర్లో పూర్తిస్థాయి సిబ్బందిని నియ మించి గ్రామాలలో పగడ్బందీగా పరీక్షలు నిర్వహించి కిడ్నీ బాధితులకు న్యాయంచేయాలని కోరారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలు- నాలుగు లేబర్ కోడ్లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఐసి సిటియు నాయకులు దున్న శ్రీనివాస్, కె.దుశ్యాంత్, పి.నాగేశ్వరరావు, పి.కామేశ్వరరావు, ఐప్వా నాయకులు కె.ఈశ్వరమ్మ, సుందరమ్మ, దాలమ్మ,వరలక్ష్మి, జయసుధలతో పాటు నారాయణ, రాజారావు అప్పారావు, లోకనాథం, అప్పయ్య, సోమేష్, వెంకటరావు, జగదీష్, లు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాలను వినియోగించుకోండి

సమన్వయకర్త బైపల్లి మోహన్‌రావు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మారుమూలప్రాంతాల్లో ఉచితంగా నిర్వహిస్తున్న వైద్యశిబిరాలను, ప్రజలు వినియోగించుకోవాలని లింగుడు పంచాయతీ సమన్వయకర్త బైపల్లి మోహన్ రావు అన్నారు. సోమవారం ఎం.సున్న పల్లి శ్రీరామకృష్ణ పరమహంస సమాజం ఆధ్వర్యంలో, నిర్వహించిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, తీరప్రాంత గ్రామాల్లో ఉచితంగా వైద్యులు తనిఖీలునిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీచేస్తారని అన్నారు. అలాగే కళ్లద్దాలుఉచితంగాపంపిణీ చేస్తారని,కండ్లు తనిఖీలు నిర్వహించి, ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పిల్ల దంగ నరసింహులు, గ్రామపెద్దలుతో పాటు, గ్రామస్తులు, యువకులు, పెద్దలు, మహిళలు, శ్రీరామకృష్ణ పరమహంస మఠం భక్తులు, జేమ్స్ ఆసుపత్రి వైద్య నిపుణులు, రోగులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయండి : డాక్టర్ శ్రీకాంత్

విశాలాంధ్ర-జలుమూరు: మంగళవారం జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారి తాడేల శ్రీకాంత్ అన్నారు. సోమవారం జలుమూరు పీహెచ్‌ఈకి ప్రత్యేక ఉత్తరం జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డాక్టర్ సిహెచ్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నేడు మంగళవారం 400 మిల్లీగ్రాముల మాత్రలు ప్రైవేట్ పాఠశాలలకు కళాశాలలో అంగనవాడి కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వబడతాయని వంశీకృష్ణ తెలిపారు. ఒకటి రెండు వైస్ మధ్య ఉన్న వాళ్ళకి అరమాత్ర 2 19 వయసు పిల్లలకి ఒక మాత్ర అందజేయాలని ఆయన కోరారు. మరల 25వ తేదీన ఇదే కార్యక్రమం జరుగుతుందని వంశీకృష్ణ తెలిపారు వ్యాధులు పట్ల ప్రజలకు అప్రమత్తం చేయాలని ఆయన సూచించారు. జిల్లా అదనపు వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు.

వినాయకుడి లడ్డు రూ.12,200లు

విశాలాంధ్ర-కవిటి : మండలంలో గల కుసుంపురం గ్రామంలో మాతృమూర్తి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయకచవితి నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం స్వామివారి నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం వేయగా సంఘ సభ్యుడు తెంబూరు ఆశీష్ రూ.12,200 వేలకు కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా మాతృమూర్తి యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ ఈ వేలం ద్వారా వచ్చిన డబ్బులతో సామాజిక కార్యక్రమాలకు వినియోగిస్తామని తెలిపారు. అనంతరం వినాయకుడిని ఆటపాటలతో గ్రామంలో ఊరేగించి నిమజ్జనం చేశారు.

గంజాయి రవాణాదారులకు రిమాండ్

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : స్థానిక ఇన్‌స్పెక్టర్‌గా మీసాల చిన్నంనాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత మరోసారి ఇచ్ఛాపురం మీదుగా గంజాయి రవాణా పై కేసు నమోదు చేసారు. ఒడిశాలోని అడవ పోలీస్ స్టేషన్ పరిధి రాయిజుక గ్రామం నుండి ముగ్గురు వ్యక్తులు ముంబాయికి గంజాయిని ఆంధ్రా మీదుగా తరలిస్తుండగా పట్టణంలో ఫకీర్‌పేట సమీపంలో అదుపులోనికి తీసుకున్నారు. ఒడిశా గజపతి జిల్లా మెయిన బ్లాక్ ఖరియాగుడాకు చెందిన రేష్మా నాయిక్, సుమతి నాయక్, గజేంద్ర నాయక్‌లు రాయిజుక గ్రామానికి చెందిన మొఘల్ నాయక్ వద్ద నుండి గంజాయిని తీసుకుని ముంబాయ్‌లో ప్రాంతర అనే వ్యక్తికి చేరవేస్తుంటారు. వారికి ఒకొక్కరికి మొఘల్ నాయక్ 10వేలు చెల్లిస్తుంటాడు. అదే క్రమంలో ఆదివారం కూడా గంజాయిని తరలిస్తున్న సమాచారం అందుకోవడంతో స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎం. చిన్నంనాయుడు, సబ్ ఇన్‌స్పెక్టర్ ఈ. చిన్నంనాయుడులు సిబ్బందితో తనిఖీలు చేపట్టగా ముగ్గురు వ్యక్తులు ప్రయాణీకుల లాగ సూట్ కేసుల్లో గంజాయిని తరలిస్తు పట్టుబడ్డారు. వారి నుంచి 32.470కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు. శనివారం బంగ్లారోడ్డు మీదుగా రైల్వే స్టేషన్‌కు వెళ్తున్న అనుమానిత వ్యక్తులను తనిఖీ చేసి వారి నుండి 11.070కిలోల గంజాయిని, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల మేరకు కర్ణాటక సియోగా జిల్లా కడేకల్‌కు చెందిన ఎన్.

రాజేష్ గౌడ్, హరేజ్ గ్రామానికి చెందిన జి. మధు (మను)లు ఒడిశాలో గంజాయి కొనుగోలు చేసి ప్రైవేట్ బస్సులో ఇచ్ఛాపురం చేరుకుని ఇక్కడి నుండి రైలు ప్రయాణానికి సిద్ధమవ్వగా వారి వద్ద బ్యాగులు పరిశీలించి గంజాయి బయటపడటంతో వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి కృషి చేస్తున్నారని, ఆ నేపథ్యంలో సరిహద్దు ప్రాంతం పురుషోత్తపురం వద్ద ప్రత్యేక తనిఖీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నామని, స్థానిక రైల్వే స్టేషన్‌లో ఆర్.పి.ఎఫ్ తనిఖీలు ఉండట్లేదనే భావనతో గంజాయి రవాణాకు అనుకూలంగా మార్చుకుంటున్నారని, అయితే స్థానిక ఇన్‌స్పెక్టర్ అతని బృంధం ప్రత్యేక శ్రద్ధతో మాదక ద్రవ్యాల నిరోధానికి చేస్తున్న కృషి అభినందనీయమని అదనపు ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం యువతపై తీవ్ర ప్రభావాన్ని కల్గిస్తుందని, తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. నిందితులను సోమవారం స్థానిక మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చి నిందితులను రిమాండ్‌కు తరలించారు.

ఈద్ మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మెళియాపుట్టి : ఈద్ మిలాద్ (ఉన్) నబి ముస్లింల పండగ సందర్భంగా మెళియాపుట్టి మండల కేంద్రంలో గల ముస్లిం వీధిలోనున్న మసీదులో ముస్లింలకు ఈద్ మిలాద్ ఉన్ నబి ని మెళియాపుట్టి మాజీ మండల దేశం పార్టీ అధ్యక్షులు అనపాన రాజశేఖర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలను పంపిణీ చేశారు. సోమవారం నాడు ముస్లిం పండుగ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ శిలార్, మండల దేశం పార్టీ మాజీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు బస్వ పరమేశ్వర్ రెడ్డి తోపాటు, ముస్లిం పెద్దలు షేక్ షైన్, షేక్ చాందు, ఇబ్రహీం, షేక్ మహమ్మదు, నవాజ్ తదితరులున్నారు.

మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-టెక్కలి: ఇటీవల టెక్కలి పంచాయతీ పరిధిలో కాంట్రాక్ట్ లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తున్న బొమ్మాళి బాలరాజు అనే వ్యక్తి దురదృష్టవశాత్తు మరణించిన విషయం అందరికీ తెలిసినదే. ఈ సందర్భంగా టెక్కలి నియోజకవర్గం యాదవ పసుపు దళ సభ్యులు తరపున సోమవారం వారి కుటుంబానికి 25వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని గొల్ల సీతాపురం గ్రామంకి వెళ్లి తమ కుటుంబాలకు అందజేశారు. ఆయన మరణిస్తూ మరో నలుగురికి అవయవదానంతో ప్రాణాల పోసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా యాదవ సాధికార కన్వీనర్ ఇప్పిలి జగదీశ్వర రావు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి జానకిరామ్ యాదవ్, సంతబొమ్మాళి మండలం యాదవ పసుపు దళ అధ్యక్షులు, కార్యదర్శులు, కొర్రయ అప్పన్న యాదవ్, ఆవల సంతోషం యాదవ్, టెక్కలి మండల యాదవ పసుపు దళ అధ్యక్షులు బొల్లి సింహాచలం యాదవ్, కార్యదర్శులు నట్టు కృష్ణారావు యాదవ్, కోనారి శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం పౌండేషన్ సభ్యులు వితరణ

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం పరిధి ప్రగడపుట్టుగ గ్రామంలో బదకల అప్పారావు హైదరాబాద్లో వలస కూలీగా పనిచేస్తున్నాడు. ఇటీవల అనారోగ్యం పాలవ్వ డంతో ఆసుపత్రిలో చేరాడు. ఆపరేషన్ నిమిత్తం 3 లక్షల రూపాయలు వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో నిరుపేద కుటుంబం కావడంతో అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు సోమవారం ఆయన కుటుంబానికి 13 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం పౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్టీ ఆస్తులకు నష్టం కలిగిస్తే సహించేది లేదు

డిసిసి అధ్యక్షులు అంబటి కృష్ణారావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : పార్టీ ఆస్తులకు ఎవరైనా నష్టం కలిగిస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అంబటి కృష్ణారావు అన్నారు. నగరంలోని ఇందిరా విజ్ఞాన భవన్ లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈనెల ఏడో తేదీన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదం విషయమై పార్టీ నాయకులు మాట్లాడుకోవడం జరిగిందన్నారు. విషయం బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడదామని తామంతా ఒప్పందానికి వచ్చినట్లు వివరించారు. అయితే గత వారం రోజులుగా ఈ విషయం బయటకు రావడం, పత్రికల్లో కథనాలు వెలువడడంతో ఈ అగ్ని ప్రమాదంలో కుట్రకోణం ఉందన్న అనుమానం కలుగుతోందని కృష్ణారావు అన్నారు. ఈ వ్యవహారం రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారడంతో తాను అదిష్టానం దృష్టికి తీసుకువెళ్లినట్టు చెప్పారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశానని అంబటి కృష్ణ వివరించారు. రాకేష్ రెడ్డి ఆదివారం పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి రాజశేఖర్ రెడ్డి, షర్మిల రెడ్డి అంటూ ఏకవచనంతో మాట్లాడడం సబబు కాదన్నారు. డిసిసి అధ్యక్షుడిగా తాను నియమాకం అయినప్పటికీ తనకు సమాచారం ఇవ్వకుండా మాజీ డిసిసి అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావు విలేకరుల సమావేశం నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా పగ్గాలు అప్పగించడం పట్ల పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు చెప్పారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లేని లోటు కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కే ఎల్ వివిఎస్ ఈశ్వరి, పట్టణ అధ్యక్షులు రెళ్ళ సురేష్ తదితరులు ఉన్నారు.

వాడవాడలా గణనాధుని నిమజ్జనాలు

విశాలాంధ్ర-పొందూరు : మండల కేంద్రం పొందూరులో పురవీధుల్లో వినాయక నిమజ్జనాలు, అన్నదానం, లడ్డు వేలం పాట, భారీ ఊరేగింపులు, రోడ్లపై భారీ దీపారాధనలుతో ఆనందోత్సవంగా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుపుతున్నారు. మండలంలో అతిపెద్ద వినాయకుడైన కబాడీ యూత్ సౌజన్యంతో నేటి జిల్లా స్థాయి పోటీలునిర్వహించారు. వీధి వీధిలోవిద్యుత్ అలంకరణతో గణనాధుని నామ స్తోత్రాలు వేదపండితుల మంత్రోక్షణలు మార్మోగుతున్నాయి. పొందూరు పట్టణంలో ఆధ్యాత్మిక పరిడవెల్లే విధంగా మారింది. డీజే ధ్వనులతోఏ వైపు చూసినా తారాస్థాయిలో అంబరాన్ని తాకిన సంబరాలుగా మారింది. మరోవైపు రాత్రిపూట భజనలు, పగలంతా అన్నదానాలు పూట పోటీగా నిర్వహిస్తున్నారు. పొందూరులో నిర్వహించే వినాయక నవరాత్రులు కారణంగా భక్తులుకు సంతృప్తికరమైన అన్నదానాలు నిర్వహిస్తున్నారు.

భిలాయిలో హిందీ దివస్‌పై చర్చా సదస్సు

విశాలాంధ్ర-పలాస : హిందీ దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో నిరంతరం కృషి చేస్తున్న బహుమితీయ సామాజిక సంస్థ భిలాయ్ ఆంధ్ర స్వాభిమాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భిలాయ్ సెక్టార్-1 అంబేద్కర్ పార్క్‌లో సోమవారం సామాజిక సేవా స్ఫూర్తితో జాతీయ భాష హిందీపై చర్చ మరియు సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కర్రి ఉమాశంకర్‌రావు మాట్లాడుతూ హిందీ భాష ఒక అధునాతన శాస్త్రీయ మరియు సంస్కారవంతమైన భారతీయ భాష అని, ఇది భారతదేశంలోని చాలా రాష్ట్రాలలో చాలా మంది ప్రజల ఆచరణాత్మక భాష అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, క్రమంగా ఊహించని విధంగా, బోధన, అధికారిక వ్యవహారాలు మరియు ఇతర పనులలో ఇతర ప్రాంతీయ భాషలతో పాటు హిందీ భాష వినియోగం గ్రాఫ్ కూడా క్రమంగా పడిపోవడం ప్రారంభమైందని అన్నారు. ప్రభుత్వ సేవలో ఆంగ్ల భాష అధిక పరిజ్ఞానం అవసరం మరియు హిందీ ప్రాంతీయ భాషలను నిర్లక్ష్యం చేయడం వల్ల హిందీ భాష ఇతర భారతీయ ప్రాంతీయ భాషల క్షీణత ఏదో ఒక విధంగా ఉందన్నారు. భిలాయ్‌నగర్ ఎమ్మెల్యే ప్రతినిధి, మాజీ కౌన్సిలర్ గుంటి రాజు మాట్లాడుతూ నేడు ప్రపంచంలోనే అత్యుత్తమ హిందీ భాషపై గౌరవం, అభిమానం ఉన్నప్పటికీ మన పిల్లలకు

ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో చదువు చెప్పించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గౌరవ వక్తలుగా వడ్డి అప్పారావు, ఎం.ఎస్.రావు, అంబటి జగన్నాథ్, డి.టి.రెడ్డి, పి.రవికుమార్, ఎస్.భాస్కర్ రావు, పి.చంద్రశేఖర్, కర్రి ప్రసాద్ రావు, దాసరి శంకర్ రావు, సి.హెచ్.అప్పల్ స్వామి, మెయిలపల్లి లోకేష్, సీతారాంలు మాట్లాడుతూ హిందీ భాష పట్ల తమకున్న గౌరవాన్ని తెలియజేస్తూ, దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆత్మగౌరవాన్ని కలిగి ఉండేందుకు మన జాతీయ భాష ఎప్పుడూ స్ఫూర్తినిస్తుందని అన్నారు.దేశంలో విదేశీ భాషల వాడకాన్ని ఆపి స్వదేశీ భాషల్లో విద్యా సంస్థలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమం కమిటీ సీనియర్ సభ్యులు జి.మాధవరావు పాల్గొన్నారు.

పొట్టదశలో జిల్లేడు కషాయంతో మేలు

విశాలాంధ్ర-కవిటి: వరి పంట పొట్టదశలో ఉన్నప్పుడు జిల్లేడు కషాయం, పొటాష్తో సమానంగా పని చేస్తుందని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జి చిట్టిబాబు అన్నారు. ఈ మేరకు సోమవారం గొర్లపాడు గ్రామంలో రైతులకు జిల్లేడు. కషాయంను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టదశలో ఉన్న వరిపైరుపై పిచికారీ చేస్తే నాణ్యమైన గింజలు,పొల్లు శాతం తగ్గుతుందని, అంతేకాకుండా కొన్ని తెగుళ్లను నివారిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్పి సంతోష్, శ్రీదేవి, రైతులు పాల్గొన్నారు.

నూతన మద్యం పాలసీ అమలులో నిబంధనలు అమలు చేయాలి

మంత్రివర్గ ఉపసంఘానికి సామాజిక కార్యకర్త అప్పన్న విజ్ఞప్తి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : రాష్ట్రంలో నూతనమద్యం పాలసీ రూపకల్పనపై రాష్ట్ర ప్రభుత్వం, మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన సందర్భంగా, పూర్తి పారదర్శకత పాటిస్తూ నియమనిబంధనలు వంద శాతం అమలు జరిగేలా రూపొందించాలని, రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్రకు, బోరుభద్ర గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గొనపు అప్పన్న లేఖ రాసినట్టు తెలిపారు. కొత్త మద్యం దుకాణాలు విద్యాలయాలు, దేవాలయాలు,ఆస్పత్రులకు కనీసం ఒక కిలోమీటర్ దూరంలో ఉండేలా చూడాలని కోరినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మద్యందుకాణాలు ఏర్పాటుచేసే ముందు గ్రామసభ ఏర్పాటుచేసి పంచాయతీ తీర్మానం జరిగిన తర్వాతనే దుకాణం ఏర్పాటు జరిగేలా నిబంధన విధించాలన్నారు. నాణ్యమైన మద్యం బ్రాండ్లనే విక్రయంజరిపి, నాసిరకం మద్యం తయారుచేసే కంపెనీలను గుర్తించి, వాటి లైసెన్స్ లను రద్దు చేసి, కేసులు నమోదు చేసేలా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ విభాగాన్ని అప్రమత్తం చేయాలన్నారు. కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించే కార్యక్రమంలో భాగంగా, మద్యం దుకాణాలు కేటాయింపులో ఆసామాజిక వర్గానికి ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

దశాబ్దాల క్రితం ఏర్పాటుచేసినా... నేటికీ భవనాలు లేని అంగన్‌వాడీ కేంద్రాలు

విశాలాంధ్ర-జలుమూరు : కొన్ని దశాబ్దాల క్రితం గ్రామీణ ప్రాంత పిల్లలకు పౌష్టికాహారం అందించాలని దృక్పథంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసింది. జలుమూరు మండలంలో ఉన్న సుమారు 95 కేంద్రాలు గతంలో కోటబొమ్మాళి ప్రాజెక్టులో ఉండేవి నేడు సారవకోట ప్రాజెక్టులో విలీనం అయ్యే దశాబ్దాల క్రితం ఏర్పాటు అయిన నేటికీ సొంత భవనాలు లేకపోవడం అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. జలుమూరు మండలం పర్లాం పంచాయతీ పర్లాం, అందరం పంచాయతీ రామకృష్ణాపురం, అందవరం, జోనకి, పెద్దదూగం, హుస్సేన్ పురం, కరవంజ పలు ప్రాంతాల్లో గ్రామాల్లో నేటికీ సొంత భవనాలు లేవు ముఖ్యంగా మండలానికి ఇద్దరు సూపర్వైజర్లు ఉన్నందున తనిఖీలు నిర్వహణలో రికార్డులకే పరిమితం అవుతున్నారు తప్ప గ్రామస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను పరిశీలించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అంగన్వాడి కేంద్రాలపై అధికారులు పరిశీలించవలసిన బాధ్యత ఉందని ప్రతినెల ప్రతి కేంద్రానికి వేల రూపాయలు ప్రభుత్వం నిధులు అందిస్తుందని వాటితో పౌష్టికాహారం అందిస్తుందని ఈకేంద్రాల్లో ఇష్టరాజ్యంగా కొనసాగుతున్న సరఫరా పై అనే విమర్శలు ఉన్నాయి ఇప్పటికైనా అధికారులు పరిశీలించి పర్యవేక్షణ లోపాన్ని తీర్చిదిద్దాలని పలు గ్రామాల ప్రజలు కోరారు.

జనసేన నేతల సహాయం

విశాలాంధ్ర-సోంపేట : ఇటీవల రేకుల కాలనీలో అనారోగ్యంతో బాధ పడుతున్న నల్ల చిరంజీవి అనే బాధిత కుటుంబానికి జనసేన పార్టీ నాయకులు సోమవారం పరామర్శించి 15500 రూపాయల నగదు సహాయాన్ని అందజేశారు. బాధితునికి చికిత్స పూర్తయ్యేంత వరకు పార్టీ తరపునర అండగా ఉండి అన్ని విధాలా సహకరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు బీన ప్రదీప్, బొమ్మిడి తేజ, ఎస్.మణి, సంతోష్, బెనర్జీ, బాలు, పిట్ట గోపాల్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదుకు గడువు పెంపు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఖరీఫ్ సీజన్ పంటలకు ఈ-పంట నమోదు గడువును ప్రభుత్వం పొడిగించిందని మండల వ్యవసాయాధికారిణి భార్గవి తెలిపారు. ఈనెల 15 వరకు విధించిన గడువును తాజాగా ఈనెల 23 వరకు పెంచినట్లు తెలిపారు. పంటా నమోదు, ఈ-కె.వై.సిలను సమీప రైతు సేవ కేంద్రాల వద్ద త్వరగా పూర్తి చేసుకోవాలని రైతులకు వ్యవసాయాధికారిణి సూచించారు.

'నీట్'లో మెరిసిన విద్యార్థులు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : మండలంలో ఈదుపురం గ్రామానికి చెందిన విద్యార్థులు నీట్-2024లో తమ ప్రతిభను కనబర్చి స్థానాలు దక్కించుకున్నారు. మాజీ సైనికోద్యోగి రుద్రకుమార్ దేవకీల కుమార్తె ఆశి ప్రవీణ జాతీయ స్థాయిలో 19,979 రాష్ట్ర స్థాయిలో 8.876ర్యాంకులను ఓ.బి.సి కేటగిరీలో 720 మార్కులకు గాను 664మార్కులు సాదించి ప్రఖ్యాత ఆంధ్ర విశ్వ కళా పరిషత్‌లో సీట్ పొందింది. కాగా అదే గ్రామానికి చెందిన సాయి, పుష్పలతల కుమారుడు ఉప్పాడ అవినాష్ జాతీయ స్థాయిలో 65,650వ ర్యాంకు పొంది ఒంగోలు రిమ్స్‌లో స్థానాన్ని దక్కించుకున్నాడు.

జిల్లా స్థాయిక్విజ్ పోటీలలో ద్వితీయ స్థానం

విశాలాంధ్ర-మందస : పలాసపురంలో సోమవారం జరిగిన జిల్లాస్థాయి క్విజ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, హరిపురం విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విద్యార్థులు కంచరాల జ్యోతి, గున్న ప్రక్షిత, మూల పవిత్ర, కె.రస్మితలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ఉమారాజ్ తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.ఉమారాజ్ మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచే క్రమంలో ఉపాధ్యాయులకు కృషికి నిదర్శనంగా విద్యార్థులు విజయం నిలుస్తుందని తెలిపారు. క్విజ్ పోటీలు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలవడానికి తోడ్పడతాయని తెలిపారు. అభినందనలు తెలియజేసిన వారిలో జి.తేజేశ్వరరావు, ఎం.చక్రధరరావు, పి లోకనాథం, జి.రమణబాబు, జి కోదండరావు, పి.జగన్‌మోహన్‌రావు, డి.కృష్ణారావు, సంతోష్‌కుమార్ పండ, కే అరుణకుమారి, ఎస్.రామారావు, ఎస్ రేణుక, బి తిరుపతిరావు, బి లక్ష్మీనారాయణ, కే.మంజుల, ఎన్.ఈశ్వరి, ఎస్.తులసి, పి.ఇందుమతి, ఎస్.స్వప్న, కే.సాంబమూర్తి, ఎస్ ప్రభాకర్ రావు, కే శేషగిరిరావు, బి రామారావు, బి శశికళ తదితరులున్నారు.